VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 18

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 23 మే 2025




## కొండపల్లి ప్రసాదరావుకు నివాళులర్పించిన బొప్పరాజు





**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి లో సీనియర్ రిపోర్టర్ కొండపల్లి శ్రీనివాసరావు తండ్రి దివంగత కొండపల్లి ప్రసాదరావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం మోపిదేవి శివారు రావి వారి పాలెం గ్రామంలో గల కొండపల్లి శ్రీనివాసరావు నివాసం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి అమరావతి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, విశ్రాంత డీఎస్పీ పోతురాజు, హాజరై కొండపల్లి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కొండపల్లి ప్రసాదరావు తన సర్వీస్ కాలంలో ఎంతో నిబద్ధత ఉద్యోగ బాధ్యతలను నిర్వహించారని పలువురు కొనియాడారు. నివాళులర్పించిన వారిలో తాడిగడపకి చెందిన రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్, అవనిగడ్డ వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, జేజే లిఫ్టింగ్ అండ్ షిఫ్టింగ్ అధినేత సాయి, పాగోలు రాజేంద్ర ప్రసాద్, కే. కొత్తపాలెం శివాలయ వ్యవస్థాపకురాలు రామశెట్టి నాగరాణి , జనసేన పార్టీ నాయకులు మోపిదేవి మండల ఉపాధకులు మేరకనపల్లి నరేష్, కోడూరు మండల బీసీ సంఘం అధ్యక్షులు కొండవీటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భిన్నమైన కళ్యాణ మండపము తొలగింపులో లభించిన రాగి నాణెములు,యంత్రము





**చందోలు (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థాన ఆవరణలో కల శిథిలమైన స్వామివారి కళ్యాణ మండప స్థానములో నూతన కళ్యాణ మండపము నిర్మించుటలో భాగముగా పాత కళ్యాణ మండపము పై భాగములో గల శిఖరమునకు పూజా కార్యక్రమంలో జరిపి తొలగించుటలో భాగముగా శిఖరము క్రింద మూడు అంగుళముల రాగి యంత్రము, మరియు 1918 సంవత్సరం నాటి రాగి నాణెములు 8 లభించనవని వీటిని నూతన కళ్యాణ మండపం నిర్మాణము జరిగిన తర్వాత విమాన గోపుర శిఖర ప్రతిష్ట కార్యక్రమంలో పాత యంత్రము, నాణెములు నిక్షిప్తం చేయడం జరుగుతుందని ఆలయ వంశపారంపర్య అర్చక స్వామి దండిభోట్ల శ్రీనివాస శాస్త్రి తెలియపరిచారని వీటిని అర్చక స్వామికి భద్రపరచమని అప్పజెప్పడం జరిగిందని, ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డి ఈ శ్రీ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ ఏ మధు కాంట్రాక్టర్ ఘంటా సాంబశివరావు విష్ణు మొలకల నాంచారయ్య, దొంతి రెడ్డి శివ నాగేందర్ రెడ్డి, అక్కల బ్రహ్మానందరెడ్డి, ద్వారపు వెంకటేశ్వర రెడ్డి, కుంచెల శివారెడ్డి గూడవల్లి అంజిబాబు వగైరాలు పాల్గొన్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలియజేసారు.

## హనుమాన్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వలేటివారిపాలెం,కలంకౌంటర్ :** వలేటివారిపాలెం పంచాయతీ లో హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ దక్షిణాముక శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల సంక్షేమం, శాంతి, సమృద్ధి కోసం హనుమంతుడి ఆశీస్సులు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ లక్ష్మీ నరసింహాం, కాకుమాని ఆంజనేయులు, కాకుమాని హర్ష, వలేటి మధు, పరిటాల భాస్కర్, గుత్తా కొండయ్య, వలేటి నరసింహం, గుత్తా మధు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ-శాఖ మంత్రి పవన్ కళ్యాణ్





**విజయవాడ,కలంకౌంటర్ :** 'ప్రకృతిని పరిరక్షించుకుంటేనే మనం ఉంటాం. చెట్లు తొలగించడం కాదు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. ప్రకృతి నుంచి తీసుకోవడం కాదు. ఇవ్వడానికి అలవాటుపడాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ పర్యావరణశాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు. నేటి సమాజంలో ప్రకృతి నుంచి తీసుకోవడమే కానీ ఇవ్వడం అలవాటు లేకుండా పోయిందని అన్నారు. ప్రకృతిని రక్షించుకుంటే.. ప్రకృతి మనల్ని రక్షిస్తుందని తెలిపారు. మన రాష్ట్రంలోనూ అటవీ భూములు ఆక్రమించుకునే వారు ఉన్నారు... కొత్తగా అడవులు సృష్టించాలన్న ఆలోచన ఉన్నవారు కరవయ్యారన్నారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు మన ఇంటి నుంచే మొదటి అడుగు వేయాలని కోరారు. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తరపున ప్రతి జిల్లాలో ఒక బయో డైవర్సిటీ పార్కు, ప్రతి గ్రామంలో ఒక పల్లెవనం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పర్యావరణం అంటే కేవలం మొక్కలకు సంబంధించిన విషయం కాదు. అది మన జీవన శైలి. ప్రకృతిని పరిరక్షించుకుంటేనే పర్యావరణ సమతౌల్యం సాధ్యపడుతుంది. ప్రకృతి పరిరక్షణకు మనం ఏమైనా చేయాలి అనుకుంటే ముందుగా ఉన్నదాన్ని చెడగొట్టకుండా ఉంటే చాలు. నా వరకూ నేను 8 ఎకరాల పొలంలో దున్నడం మానేసి అక్కడ సహజంగా మొక్కలు పెరిగే ఏర్పాటు చేశాను. జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు నా వంతు నేను కృషి చేయాలన్న ఆలోచనతోనే అలా చేశాను. సహజంగా పెరిగిన మొక్కలు మనకి అవసరం లేకపోవచ్చు. కానీ అవి జీవ వైవిధ్యానికి తోడ్పడతాయి. ప్రతి ఒక్కరు మన పెరట్లో జీవ వైవిధ్యం పెంచేందుకు చేయగలిగింది చేసి తోడ్పడాలి. మన అవసరాల కోసం చెట్లు కొట్టేస్తున్నాం. తిరిగి నాటడం లేదు. మన సంస్కృతి చెప్పే వసుధైక కుటుంబం ప్రతి జీవికి బతికే హక్కు కల్పిస్తుంది. మన పండుగలు, సంస్కృతి ప్రకృతిలోని జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకుంటేనే మనం బతికి ఉంటామని చెబుతాయి. వినాయక చవితి పూజకి 54 రకాల ఔషధ మొక్కలు వినియోగించాలని పెద్దలు చెబుతారు. వనజీవి రామయ్య గారు లక్షల సంఖ్యలో చెట్లు పెంచారు. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవడానికి మన వంతు మనం చిన్న చిన్న పనులు చేస్తే చాలు. నా వ్యవసాయ క్షేత్రంలో చిన్న చిన్న కుంటలు తవ్వితే అది కుందేళ్లు, నెమళ్లకు ఆవాసంగా మారింది. ప్రకృతి పరిరక్షణకు మన ఇంట్లో, మన పెరట్లో ఏం చేయగలం అనే ఆలోచన ప్రతి ఒక్కరు చేయాలి.





సరస్వతి పుష్కరాలలో భాగంగా కాళేశ్వరంలో పుణ్య స్నానమాచరించిన ఈటల రాజేందర్ దంపతులు
-హైదరాబాద్,కలంకౌంటర్ :

## ఏపీలో దసరా నాటికి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందిస్తాం: మంత్రి నారాయణ



**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీ రాష్ట్రంలో పేదలకు మంత్రి నారాయణ శుభవార్త చెప్పారు ఎంత ఖర్చయినా మహిళలకు టిడ్కో ఇళ్లు ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారని అన్నారు. ఈ దసరా నాటికి పేదలకు టిడ్కో ఇళ్లను అందిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేయాలంటే రూ.7 వేల కోట్లు కావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పులు చేసి వాటిని పక్కదారి పట్టించారు. 2014%-%19 మధ్య ప్రతిపాదించిన 7లక్షల టిడ్కో ఇళ్లు అవి వైసీపీ హయాంలో ఆగిపోయాయని ఆయన స్పష్టం చేశారు.

## ముగిసిన శ్రీ సత్య సాయి అఖండ జ్యోతి వేడుకలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ సత్య సాయి సమితి ఆధ్వర్యంలో 100 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి అఖండ జ్యోతి వేడుకలు గురువారంతో ముగిశాయి. హనుమజ్జయంతిని పురస్కరించుకుని సుందరకాండ పారాయణ చేశారు ఈ సందర్భంగా ప్రతినెల పేదలకు అందజేసే సత్యసాయి అమృత కలశాల పంపిణీ మంగళ హారతి నారాయణ సేవ నిర్వహించారు. జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త లక్ష్మీ ప్రసూన ఆధ్వర్యంలో 100వ రోజు లలితా దేవి కుంకుమార్చన జరిగింది ఈ కార్యక్రమాలలో పాతూరి జ్ఞానేశ్వరి శర్మ, మారేమండ బాల భాస్కరరావు, పోతుకూచి ఆంజనేయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగు అప్సర అవార్డ్స్, 20 సంవత్సరాల వేడుక..

### ఈ శనివారం సాయంత్రం 5:30 గంటలకు!




**ఒంగోలు, కలంకౌంటర్ :** ప్రారంభించిన రోజునుంచీ ప్రతిభావంతులైన కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొడుతూ తిరుగులేని ఛానల్గా ఎదిగింది జీ తెలుగు. మే 18, 2025కి విజయవంతంగా ఇరవై సంవత్సరాల మైలురాయిని చేరుకున్న సందర్భంగా వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలకు ప్రతిష్ఠాత్మక జీ తెలుగు అప్సర అవార్డులను ప్రదానం చేసింది. వెండితెర, బుల్లితెర తారల సందడితో వైభవంగా జరిగిన జీ తెలుగు అప్సర అవార్డ్స్ ఈ శనివారం, మే 24, 2025 సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రసారం కానుంది! అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, రవి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమంలో డ్రామా జూనియర్స్ పిల్లలు చిరంజీవి, బాలకృష్ణ గెటప్‌లో వేదికపైకి వచ్చి ప్రముఖ నటి రోజాకు అవార్డు అందించారు. జయప్రద, ఐశ్వర్య రాజేష్, అనిల్ రావిపూడితో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాలోని సీన్స్ని రీక్రియేట్ చేశారు. అమల అక్కినేని రవి, రోజాతో కలిసి డాన్స్ చేయడమే కాకుండా, జంతు సంరక్షణ, నాగార్జున, నాగచైతన్య, అఖిల్ గురించి పలు విషయాలు పంచుకున్నారు. జయసుధకు అభిమానులు ఆటోగ్రాఫ్‌లతో అలంకరించిన చీరను బహుమతిగా ఇచ్చారు. రమ్యకృష్ణ నటించిన ప్రముఖ పాత్రలతో ఓ చక్కని ప్రదర్శన ఇచ్చారు. మంచు లక్ష్మీ తన డాన్స్తో అలరించగా, కోర్ట్ సినిమా ఫేమ్ శ్రీదేవి తన తల్లి గురించి పంచుకున్న విషయాలు అందరినీ కంటతడి పెట్టించాయి. రవి, సుధీర్ కలిసి డైరెక్టర్ సుకుమార్‌ను పలు సరదా ప్రశ్నలతో ఆటపట్టించారు. వ్యాపారంలో విజయవం తంగా రాణిస్తూ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్న మార్గదర్శి చిట్ ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ ప్రతిష్ఠాత్మక మహిళా మార్గదర్శి అవార్డు అందుకున్నారు. హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ తన తండ్రి AI చిత్రాన్ని చూసి భావోద్వేగానికి లోనయ్యారు. సమంత 15 ఏళ్ల సినీ ప్రయాణాన్ని అద్భుతమైన ప్రదర్శన, కేక్ కట్టింగ్‌తో ఈ వేదికపై ఘనంగా జరుపుకున్నారు. 114 ఏళ్ల పద్మశ్రీ తిమ్మక్క ఎనభై సంవత్సరాల్లో 8000 చెట్లు నాటినందుకుగానూ ఈ వేదికపై సన్మానించారు. జీ తెలుగు తారలు చేసి నవదుర్గ ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. మోనికా రెబా, హెబా పటేల్, శ్రీదేవి, రోషన్ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఘనంగా జరిగిన ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులైన సంయుక్త మీనన్, మీనాక్షి చౌదరి, మురళీ మోహన్, అన్నపూర్ణ, స్వప్న దత్, ప్రియాంక దత్, జీవిత రాజశేఖర్, శివాని రాజశేఖర్, సుమ కనకాల, కోన వెంకట్, నిహారిక కొణిదెల, అనసూయ, డైరెక్టర్ నందిని రెడ్డి, రజిత, ప్రగతితో పాటు మరికొందరు నటీనటులు పాల్గొని సందడి చేశారు. హృదయాలను హత్తుకునే క్షణాలతో ఈ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. డాన్స్ ప్రదర్శనలు, అవార్డ్స్ అందుకున్న అనంతరం పలువురు ప్రముఖుల భావోద్వేగభరిత ప్రసంగాలు ప్రేక్షకుల మనస్సులను గెలుచుకుంటాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## దేశంలోనే పర్యాటక రంగంలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి

### - రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్



**భీమవరం(పశ్చిమగోదావరి జిల్లా),కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక రంగంలో ఐదేళ్లలో దేశంలో ఏపిని మొదటి స్థానంలో నిలిపేందుకు లక్ష్యంగా పెట్టుకుని పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి, పలు పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా కాళ్ళ మండలం కోపల్లె మంతెన హెరిటేజ్ నందు రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలో హోం స్టే విధానాన్ని అభివృద్ధి చేస్తూ, పర్యాటకులకు చక్కని అనుభూతి, తియ్యని జ్ఞాపకాలను పదిలం చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1,842 హోం స్టే యూనిట్లు విజయవంతంగా నడుస్తున్నాయని, ఒక తిరుపతి లోనే 561 హోమ్ స్టేలు పనిచేస్తుండటం విశేషం అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు పర్యాటకులకు ఆకర్షణగా మారడం, వ్యవసాయ క్షేత్రాలు, పల్లె సంస్కృతి, హస్తకళలకు గల ప్రాధాన్యతను ప్రతిబింబించేలా ఈ విధానం సాగుతోంది అని అన్నారు. ఈ విధానానికి పశ్చిమగోదావరి జిల్లా కోపల్లెలోని మంతెన హెరిటేజ్ హోం స్టేకు ఆదర్శంగా నిలిచిందని ఇక్కడ వాతావరణం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందని అన్నారు. సెర్ప్, మెప్మా మహిళల భాగస్వామ్యంతో దిండి, అరకు ప్రాంతాల్లో పైలెట్ ప్రాజెక్టులకు శిక్షణ ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం, మెరుగైన రాయితీలు,ప్రోత్సాహకాలు అందించడం అభినందనీయం అన్నారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించిన 12 వ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పర్యాటక రంగంలోని పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇస్తూ, పర్యాటకానికి మద్దతుగా ఉండే వ్యవస్థలను బలోపేతం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఉప విభాగాలను అభివృద్ధి చేసుకుంటూ పర్యాటక రంగ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసేలా ప్రభుత్వం నూతన పాలసీని రూపొందించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పర్యాటక విధానం ప్రకటించాక ఆతిథ్య రంగంలో ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని, దీనిలో భాగంగానే ఇప్పటికే దాదాపు 18 వేల మందికి ఉపాధి అవకాశాలు 27 ప్రముఖ హోటళ్లు పనులు ప్రారంభించడం ఆహ్వానించ దగ్గ పరిణామం అన్నారు. ఒకప్పుడు భారతీయుల దృష్టిలో పర్యాటకమంటే తీర్థయాత్రలు, పుణ్యక్షేత్రాలు మాత్రమే అనుకునే వాళ్ళం అని, ఇప్పుడు చారిత్రక, ప్రకృతిక ప్రదేశాల సందర్శనకు హోం స్టేకు పర్యాటకులు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. మన రాష్ట్రం ఇటు దేవాలయాలు, పుణ్య క్షేత్రాలతో పాటు చారిత్రక, ప్రకృతి సౌందర్య స్థలాలకు నిలయం అని అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల దేవస్థానం, శ్రీకాళహస్తి, శ్రీశైలం కాణిపాకం, విజయవాడ కనకదుర్గ దేవాలయం, సింహాచలం, అంతర్వేది,పుట్టపర్తి లాంటి పుణ్యక్షేత్రాలు, అరకు లోయ, బొర్రా గుహలు, పాపి కొండలు, హార్సిలీ హిల్స్, కొల్లేరు సరస్సు, పులికాట్ సరస్సు లాంటి ప్రకృతిక ప్రదేశాలు, అమరావతి స్తూపం, ధవళేశ్వరం బ్యారేజ్ లాంటి చారిత్రక ప్రదేశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. దేశంలోనే మూడవ అతిపెద్ద సముద్ర తీరం కలిగి ఉండడం రాష్ట్రానికి అదనపు ఆకర్షణ అని బ్లూ ఫాగ్ బీచ్‌గా ఎంపికైన రుషికొండ బీచ్‌తో పాటు, కాకినాడ, సూర్యలంక, మైపాడు, రామాపురం బీచ్‌లకూ బ్లూ ఫాగ్ గుర్తింపు సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. పర్యాటకులను మరింత ఆకర్షించేలా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, వెల్‌నెస్, అగ్రిటూరిజంలను కలుపుతూ ప్రభుత్వం టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రాజెక్టులను రూపొందిస్తున్నామని, దీనిలో భాగంగా కృష్ణానదిపై నీటిలో తేలియాడే రెస్టారెంటు (ఫ్లోటింగు రెస్టారెంటు), విజయవాడలో బెర్మ్ పార్క్, కోనసీమ బ్యాక్ వాటర్‌లో సింగిల్ బెడ్‌రూమ్ లగ్జరీ హౌస్ బోటులు ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. పోలవరం నుంచి పట్టిసీమ మధ్య తీగల వంతెన, విజయవాడ లోని భవానీ ద్వీపంలో థీమ్ పార్క్, వాటర్ పార్క్ లాంటివి ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి అనుమతితో మంత్రివర్గం ఆమోదం తర్వాతే కేటాయింపులు చేసేలా కొత్త విధానం రూపొందించడం జరిగిందన్నారు. రూ 50 కోట్ల కంటే తక్కువ పెట్టుబడులు పెట్టే సంస్థ (ఎంఎస్‌ఎంఈ) లకు బిడ్డింగు ప్రాతిపదికన భూమి కేటాయింపులు చేస్తామన్నారు. ఈ విధంగా పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం గత పది నెలల వ్యవధిలో కీలక నిర్ణయాలు తీసుకుందని, పర్యాటకులకు కావాల్సింది భద్రత, పరిశుభ్రత ఈ రెండూ లోపించినప్పుడు ఎంతటి అద్భుత సందర్శనీయ స్థలాలు ఉన్నా పర్యాటకులురారని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఈ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిందని వీటితో పాటు పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారం తయారుచేయడంపై జాగ్రత్తలు తీసుకుంటుందని తెలిపారు. పర్యావరణం పర్యాటక రంగానికి జీవం అభివృద్ధి కోసం వేస్తున్న అడుగులు జీవావరణాన్ని ధ్వంసం చేయకుండా కూటమి ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటుందిని తెలిపారు. ప్రస్తుతం ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న రాజధాని అమరావతి ప్రాంతాన్ని కూడా చారిత్రక, సాంస్కృతిక, ఆధ్యాత్మక, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం రాష్ట్రానికి మరింత కలిసొచ్చే అంశం మని అన్నారు. పర్యాటక రంగంపై మీడియా విస్తృత ప్రచారం కల్పిస్తే రాష్ట్ర అభివృద్ధితో పాటు యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, టూరిజం సహాయ సంచాలకులు ఏ.లాజ్ వంతినాయుడు, మేనేజరు ఏ.రాజ్యలక్ష్మి, కన్సల్టెంటు డి.సాహితి, జిల్లా టూరిజం అధికారి ఏ.వి.అప్పారావు, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, ఇంచార్చి హౌసింగు పిడి జి.పిచ్చయ్య, ఇఇ యం.శ్రీనివాసరావు, తహాశీల్దారు జి.సుందర్ సింగు, యంపిడివో డా.జి. స్వాతి, మంతెన హెరిటేజ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో నియోజకవర్గంలో ఒక్క ఎకరా కూడా మునగనివ్వను - ఎం ఎల్ ఏ రాము

● రూ.3 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైన్లలో పూడిక తీత పనులు





**గుడివాడ,కలంకౌంటర్ :** మాది రైతు ప్రభుత్వమని, రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనీగండ్ల రాము పేర్కొన్నారు. వర్షాల వల్ల నియోజకవర్గంలో ఒక్క ఎకరా పంట కూడా మునిగనివ్వనని ఆయన స్పష్టం చేశారు. గుడివాడ రూరల్ మండలం సిద్ధాంతం గ్రామంలోని పాలకోడు డ్రైన్లో పూడికతీత పనులను పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రైతులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వయంగా ప్రోక్లైన్ నడుపుతూ డ్రైన్ లోని పూడికను ఎమ్మెల్యే రాము తొలగించారు. అనంతరం స్థానిక రైతులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న ఇతర డ్రైన్లలో పూడికతీత పనులను త్వరగతిన ప్రారంభించాలని డ్రైనేజీ శాఖ ఉన్నత అధికారులకు ఎమ్మెల్యే రాము ఫోన్ చేసి సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలనతో డ్రైనేజీ వ్యవస్థ సర్వనాశనం అయిందన్నారు. రైతుల ఇబ్బందులను స్వయంగా చూసి వారు కష్టాన్ని తెలుసుకున్న తాను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గంలోని ప్రధాన డ్రైన్లలో మూడు కోట్ల రూపాయలతో పూడికతీత పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే అనేక డ్రైన్లలో పనులు పూర్తికాగా, త్వరలో పోలరాజు, కొమరవోలు డ్రైన్లలో పూడిక తీత పనులు ప్రారంభమవుతాయన్నారు. పంట కాలువలు మరియు డ్రైన్లలో జరుగుతున్న పనుల్లో నీటి సంఘాలు చాలా ఉత్సాహంగా పాల్గొంటున్నాయని ఎమ్మెల్యే రాము తెలిపారు. గత ప్రభుత్వంలో మాదిరి కాకుండా, కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో పనులు చేసేలా నీటి సంఘాలు స్థానిక రైతులతో కలిసి పర్యవేక్షిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో డ్రైనేజీ వ్యవస్థను సర్వనాశనం చేసి, రైతాంగానికి నష్టం కలిగించిందని ఎమ్మెల్యే రాము మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వమని, రైతాంగ శ్రేయస్సే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,డ్రైనేజీ డి ఈ గణపతి, ఏ ఈ కుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్ రావు, కూటమి పార్టీల నీటి సంఘం డీసీ లు నాయకులు మలిపెద్ది సుబ్రహ్మణ్యం, ఆంజనేయులు ,బొప్పన శివప్రసాద్, వీరమాచినేని శివప్రసాద్, నాగ వెంకటేశ్వరరావు, తనకోటి, పెద్దిబోయిన రాజు, లింగం చిట్టిబాబు, పేర్ని జగన్, అడుసుమిల్లి శివ రాజేష్, బుర్ర నాగేశ్వరరావు, చలసాని శ్రీధర్, ఆంజనేయులు, వీరవరపు వంశీ కృష్ణ, అట్లూరి స్వరూప్, మేక వెంకటేశ్వరరావు, అనిల్, శివన్నారాయణ, మెండం వీర్రాజు, కాశీయా, విజయ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆత్మీయ సమావేశం..

● తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్తగా అప్పారావు





**విశాఖపట్నం,కలంకౌంటర్ :** విశాఖపట్నం జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త గా నియమితులైన మొల్లి అప్పారావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి , డా.కుంభా రవిబాబు , గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి , రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, పేర్ల విజయ్ చంద్ర , పార్టీ నాయకులు గోలగని శ్రీనివాస్, రవి రాజు , రొంగాలి జగ్గనాధం , జిల్లా పార్టీ కమిటి నడింపల్లి కృష్ణంరాజు, ద్రోణంరాజు శ్రీ వాస్తవ, కటారి అల్లు శంకర్ రావు , అనిల్ కుమార్ రాజు , పల్లా దుర్గారావు , డా.మంచా నాగ మల్లీశ్వరి, జిల్లా అనుబంధ అధ్యక్షులు ఉరుకూటి రామచంద్రరావు (చందు), పెదాడ రమణి కుమారి, శివ రామకృష్ణ, పులగం కొండా రెడ్డి, పీలా ప్రేమ కిరణ్ జగదీష్, గున్నంటి పూర్ణానంద శర్మ (పూర్ణ), దేవరకొండ మార్కెండేయులు , కార్పొరేటర్లు నక్కిల్ల లక్ష్మి , బిపిన్ కుమార్ జైన్, రెయ్యి వెంకట రమణ, కే.వి శశికల్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనుష %-% లతిష్, పార్టీ నాయుకులు కే రామ్మన్ పాత్రుడు , సత్యాల సాగరిక పాల్గొన్నారు.

## రామతత్త్వం వైపు నడిపించే శ్రీ రామ్నాథ్ గురువు ప్రవచనం

● శ్రీ కోదండ రామాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



**కందుకూరు,కలంకౌంటర్ :** హనుమాన్ జయంతి సందర్భంగా కందుకూరు పెద్ద బజార్ లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకం, చందనాలంకారం, ఆకు పూజ ఆలయ అర్చకులు శ్రీ రామచంద్రాచార్యులు వేదమంతాలతో పూజ నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన శ్రీరామ శరన్ గురుదేవుల ప్రియ శిష్యులు శ్రీ రామ్నాథ్ బిరుదంకితులు పంగులూరు గోవిందరావు ప్రవచనము భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. శ్రీరామ తత్వం ఎంతో ప్రేమతో కూడుకుందని, రామాయణమంటే, బంధాలకు అనుబంధాలకు, కుటుంబ విలువలకు ప్రాధాన్యత నిచ్చే ఆదికావ్యమని అన్నారు. శ్రీరాముని స్మరించిన ప్రతి ఒక్కరికి హనుమంతుని అనుగ్రహం ఉంటుందని గురూజీ తెలిపారు. శ్రీరామనాథ్ గురూజీ సాధన అనుష్టానం లో 16 కోట్ల రామనామ జపం పూర్తి చేశారు. రామ్నాథ్ అంతేకాకుండా 120 సార్లు రామాయణ పారాయణం చేసి 350 సార్లు సుందరకాండ పారాయణం 30 సార్లు భాగవత పారాయణం చేసి ఆ రామాయణంలోని రహస్యాలను బహిర్గతం చేస్తూ పంచామృత ధార పుస్తక ఆవిష్కరణ ఆయన చేశారని హనుమాన్ గురుస్వామి హనుమద్ ప్రసాద్ అన్నారు. అనంతరం శ్రీరామనాథ్ గురూజీని ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున టిడిపిలో చేరికలు

● ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి





**చంద్రగిరి,కలంకౌంటర్ :** చంద్రగిరి నియోజకవర్గం లో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగులుతోంది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చిగురువాడ, పద్మావతి పురం వైసిపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టిడిపి కండువా కప్పుకున్నారు. తనపల్లిలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే పులివర్తి నాని టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాక్టర్ సి దివాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గారు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇతర పార్టీ నేతలు, కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని చెప్పారు. పార్టీ కండువా కప్పుకున్న వారిలో చిగురువాడకు చెందిన ఎం ప్రదీప్ రెడ్డి, పద్మావతి పురం కు చెందిన జ్యోతి, రాజేంద్ర, కేసి పేటకు చెందిన పిపాసి పెద్ద సంఖ్యలో వైసిపి కార్యకర్తలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు

## పొన్నలూరు మండలంలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి



**పొన్నలూరు, కలంకౌంటర్ :** పొన్నలూరు మండలంలో ముండ్లమూరి వారి పాలెం, చెరుకూరు, పొన్నలూరు, నాగిరెడ్డి పాలెం వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముండ్లమూరి వారి పాలెం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటుచేసిన అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద మండా మల్లికార్జున, దాతలు ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున అన్న ప్రసాద వినియోగం జరిగింది. ముండ్లమూరు వారి పాలెం శ్రీ కోదండ రామాలయం ఎదుట ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెరుకూరు వీర ప్రతాప ఆంజనేయ స్వామి వద్ద మోదదుగు వంశీయుల ఆధ్వర్యంలో



ఆంజనేయస్వామికి పూజా కార్యక్రమాల నిర్వహించారు. రెడ్డిపాలెం గ్రామంలో ఈ మధ్యన ఏర్పాటుచేసిన ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం వద్ద గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొన్నలూరు పై రెడ్డిపాలెం విగ్రహాల వద్ద ఆయా గ్రామస్తులు భక్తులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అన్న ప్రసాద వినియోగం జరిగింది.

## శ్రీ వాసవి క్షేత్రంలో హనుమజ్జయంతి పూజలు





**పెడన (కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో హనుమజ్జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఉపాలయమునందు శ్రీ స్వామి వారికి 21 ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకములు తమలపాకులతో అర్చన పూజా కార్యక్రమాలను శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకున్న భక్తులకు తమన శంకర జల్లురి కోటేశ్వరరావు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె సి జి ఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ ప్రధాన కార్యదర్శి జవాజీ మాధవి కోశాధికారి తమ్మన అన్నపూర్ణ కార్యవర్గ సభ్యులు తాతా భాగ్యలక్ష్మి పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ సలహాదారులు ఆలపాటి లక్ష్మి కార్యవర్గ సభ్యులు జల్లూరి పద్మావతి పొట్టూరి లక్ష్మి మద్దుల కుమారి తదితరులు పాల్గొన్నారు.





తిరువూరు పట్టణ దారా పూర్ణయ్య టౌన్ షిప్ నందు తిరువూరు అఫీషియల్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన అండర్ 19 క్రికెట్ టోర్నమెంట్ ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సబ్ ఇన్స్పెక్టర్ కేవీజీవీ . సత్యనారాయణ వేసవి సెలవులు దృష్ట్యా పిల్లలు ఎలాంటి ఆన్ లైన్ గేమ్స్ కు బానిసలు అవ్వకుండా క్రీడలు మానసిక ఉత్సాహాన్ని కలుగజేస్తాయని తెలియజేసిన ఎస్ ఐ టోర్నమెంట్ లో పాల్గొన్న నిర్వాహకులు రవి, లోకేష్ కాంత్, బాబా, మోహన్ కృష్ణా తదితరులు

**–తిరువూరు,కలంకౌంటర్ :**

## పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, కలంకౌంటర్ :** నగరపాలక సంస్థ పరిధిలోని భూపాల్ హౌసింగ్ కాలనీలోని పార్క్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 50 వార్డులోని భూపాల్ హౌసింగ్ కాలనీ, తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను గురువారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేయాల్సిన పనుల గురించి ప్రజలు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూపాల్ హౌసింగ్ కాలనీలోని పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే సీసీ రోడ్లు ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేయాలని అన్నారు. ప్రధాన రహదారి పక్కన వెళుతున్న మురుగునీటి కాలువ నీరు రోడ్డుపైకి రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి , డి.ఈ. వెంకటప్రసాద్, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయమానంగా హనుమాన్ శోభాయాత్ర జరిగింది. విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్,కందుకూరు ఆర్ఎస్ఎస్ ఖండ సంఘచాలక్ డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. కందుకూరు అంకమ్మ దేవాలయం వద్ద ఉన్న బజరంగి సెంటర్ నుంచి పోస్ట్ ఆఫీస్ సెంటర్, వెంకటనారాయణ బజార్, పోతురాజు మిట్ట, పామూరు సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదగా బజరంగ్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ తో శోభాయమానంగా సాగింది. దారి మధ్యలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, అమరజీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బజరంగీ సెంటర్ ఆంజనేయస్వామి ఆలయ నిర్వాహకులు కళ్యాణ్ మిత్ర బృందం, హిందువులు, హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేయాలి

- టీడీపీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం మినీ మహానాడు లో నూతనంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్ కుమార్ లు గురువారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆయన ఆశీస్సులు తీసుకుని గొర్రెపాటి గోపీచంద్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులు అందరినీ కలుపుకుంటూ ఎంతో బాధ్యతతో తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టత చేసే విధంగా కృషి చేయాలి అని సూచించారు. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే పార్టీ అని స్వర్గీయ అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ ఎంతోమంది నాయకులను తయారు చేసింది అన్నారు. మచిలీపట్నం నగర తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా ఉంటూ మంత్రి కొల్లు రవీంద్ర కు, తెలుగుదేశం పార్టీకి మచిలీపట్నం నగర ప్రజల్లో మంచి పేరు తీసుకువచ్చి రాబోయే మచిలీపట్నం నగర కార్పొరేషన్ ఎన్నికలలో మున్సిపాలిటీ పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసే విధంగా మచిలీపట్నం నగరంలోని 50 డివిజన్లను అనుసంధానం చేసుకుంటూ, అందరినీ కలుపుకుంటూ ముందుకు వెళ్లాలని తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన లోగిశెట్టి వెంకటస్వామి, బచ్చుల అనిల్ కుమార్ కు గోపిచంద్ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, చిన్నం శివనాగేశ్వరరావు, పి. వి. ఫణి కుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకల్లో గొర్రెపాటి గోపీచంద్ ,గడ్డంరాజు కూటమి నాయకులు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ వాడవాడలా ఆంజనేయ స్వామి దేవాలయల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ పూజారులు శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారని అన్నారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజాది కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో తులతూగుతూ ఆయురారోగ్యాలతో ప్రజలు సంతోషంగా ఉండేలా హనుమంతుని కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరి పై ఉండేలా ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్టు గోపి చంద్ తెలిపారు. జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు మాట్లాడుతూ ఈడేపల్లి శక్తి గుడి ప్రాంగణంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి వారికి భక్తుల కానుకలతో వెండి తొడుగులిను ఆళ్ల మాధవ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి వెండి తొడుగును అలంకరించారని అన్నారు అనంతరం ఆళ్ళ మాధవ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ గావించారన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు ఫణికుమార్ మాట్లాడుతూ హనుమంతుడు సీతారాముల దాసునిగా, రామ భక్తునిగా, విజయప్రదాతగా, రక్షకునిగా హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలవబడే దేవుడు అని ఆంజనేయుడు, హనుమాన్, బజరంగబలి, మారుతి, అంజనిసుతుడు వంటి ఎన్నో పేర్లతో భక్తులు పూజిస్తారని విదేశాల్లో సైతం హనుమంతుని ఆరాధిస్తారని తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయం లేదా విగ్రహం లేని గ్రామాలు అరుదని అన్నారు. నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి స్వామి ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్ కు విన్నకోట నరసింహారావు ఆళ్ల మాధవ తదితరులు శాలువాతో సత్కరించి పండితులచే ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం ఇరువురికి కూటమి నాయకులు అభినంద నలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గడ్డం రాజు, ఆళ్ళ మాధవ, పి వి ఫణి కుమార్,చిన్నంశివ, లోగిశెట్టి స్వామి, బచ్చుల అనిల్,దేవనూరివీర బాబు, మంచాల రాంబాబు, బసవయ్య ఆలయ ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీతో అందించే ఎరువుల పంపిణీ ని సద్వినియోగం చేసుకోండి..

- జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** కూటమి ప్రభుత్వం 50% సబ్సిడీతో రైతులకు అందించే పచ్చి రొట్ట ఎరువులను సద్వినియోగం చేసుకుని తమ పంటలను పరిరక్షించుకోవాలని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. గురువారం అరిసేపల్లి గ్రామ పంచాయతీలోని చిట్టి పాలెం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద 50% రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చెపట్టారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు భూసారం పెంపొందించుకోవడానికి పచ్చి రొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని నేల గుల్లగా మారి నీరు ఇంకే గుణం పెరుగుతుందన్నారు. మండల వ్యవసాయ శాఖ ఏ.వో. హారిక మాట్లాడుతూ నేలలో ఉపయోగకరమైన సూక్ష్మజీవుల వృద్ధి జరుగుతుందన్నారు. రసాయినిక ఎరువులు వాడకంను తగ్గించుకోవడానికి పచ్చి రొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయని, రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం సబ్సిడీపై అందించే ఎరువులను వాడి వారి పంటను అభివృద్ధి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి.హారిక తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్(నాని) మండల పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ లంకే శేషగిరి, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్, అరిసెపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివయ్య , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటం మధు, గ్రామ కమిటీ అధ్యక్షులు అమ్మిరెడ్డి శివ,పామర్తి లక్ష్మణ, చిట్టి బొమ్మ వనరాజు ,బసవయ్య ,పాండురంగారావు , ఏ ఈ ఓ లు , వి ఏ. ఏ. లు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# హనుమాన్ జయంతి







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం అధ్యక్షుడు మామిడి మురళీ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మోటమర్రి బాబాప్రసాద్,ఉపాధ్యక్షుడు సామా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభా యాత్ర ప్రారంభించిన సి హెచ్ ఆర్



**జంగారెడ్డిగూడెం,కలంకౌంటర్ :** శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం మద్ది ఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద హనుమాన్ శోభాయాత్ర జండా ఊపి ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చిన్ని రామ సత్యనారాయణ.





తిరువూరు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో హనుమజ్జయంతి సందర్భంగా విశేష పూజలు. ఆలయ అర్చకులు భవాని రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన పూజాదికల్లో పాల్గొన్న భక్తులు.

**తిరువూరు,కలంకౌంటర్ :**

# జిల్లా సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ రగడ..

-జడ్పిటిసిలు ఎంపీటీసీలు సభ నుండి బాయికాట్






**.మచిలీపట్నం,కలంకౌంటర్ :** గురువారం జరగవలసిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే పోడియం దగ్గర ఎంపీటీసీలు జడ్పీటీసీలు తీవ్ర నిరసన తెలిపారు. ఎంపీటీసీలు జడ్పీటీసీలు సభని బాయికాట్ చేసి సమావేశ మందిరం బయట నినాదాలు చేశారు. అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా తమకు చెల్లించవలసిన గౌరవ వేతనాన్ని ఇంతవరకు చెల్లించకపోవడం దారుణమన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, వారి జీతభత్యాలు తీసుకోవడం లేదా? అని ప్రశ్నించారు. మాపై ఎందుకు ఈ వివక్ష అని ఎలుగెత్తి చాటారు. గత రెండు సంవత్సరాలుగా బకాయి పడ్డ నెలవారీ గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే సభ నుండి బయటకు వచ్చి ఎంపీటీసీలు, జడ్పీటీసీలు తమ నిరసనను తెలిపారు. దీంతో సభలో ఏ విషయాలు చర్చించక పోడియం పైనే జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, విజయవాడ కలెక్టర్ లక్ష్మీషా, ఏలూరు సబ్ కలెక్టర్ తదితరులు వేచి చూశారు. సభలో కూర్చోమని జడ్పిటిసి లను, ఎంపీటీసీలని అభ్యర్థించినా వినకుండా ప్రజా ప్రతినిధులు బాయికాట్ చేసారు. సభలో ఏ విషయాలు చర్చించకుండా మౌనంగా ప్రజా ప్రతినిధుల కోసం అధికారులు ఎదురుచూడడం గమనార్హం. జిల్లా పరిషత్ సీఈవో బయటకు వెళ్లి ప్రజాప్రతినిధులను అభ్యర్థించినా ఎంపీటీసీలు జడ్పీటీసీలు లోపలికి రాకుండా బయటికి వెళ్లిపోయారు. దీంతో జిల్లా అధికారులు అయోమయంలో పడిపోయారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక మీడియాతో మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎంపీటీసీలకు జడ్పీటీసీలకు గౌరవ వేతనాన్ని చెల్లించడం లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి ఉందని తెలియజేశారు. తాము ఎప్పటికప్పుడు అడుగుతున్నప్పటికీ, ఇదిగో అదిగో అని కాలయాపన జరుగుతొంది తప్ప, సకాలంలో జీతభత్యాలు అందడం లేదని తెలిపారు. అలాగే ఏ కార్యక్రమాలకి ప్రోటోకాల్ పాటించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తానికి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం సభ్యులు ఎవరూ లేకపోవడం వల్ల కార్యక్రమాలు జరగకుండా వెలవెల బోయింది.

# రాజా రామ్మోహన్ రాయ్ జయంతి వేడుకలు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక జగన్నాధ పురం లోని బ్రహ్మ సమాజ ప్రార్ధన మందిరం లో రాజా రాంమోహన్ రాయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సంస్థ కార్యదర్శి డా ఉడత్తు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు డా ఉడత్తు మాట్లాడుతూ మే 22 1772సం రాజా రాంమోహన్ రాయ్ బెంగాల్ ప్రెసిడెన్సీ లోని రాధనగర్ లో జన్మించారని అన్నారు బ్రహ్మ సమాజ వ్యవస్థపుకలో ప్రధమలని పేర్కొన్నారు. ఆ నాటి సాంఘిక దురాచారాలను రూపు మాపటానికి కృషి చేసారని నొక్కి వక్కానించారు మనమందరం నేటికి ఆ ఫలితా లను అనుభవిస్తున్నామని అన్నారు. పలువురు వక్తలు ఘనంగా నివాళులు అర్పించారు. నాటి సతీ సహాగమనాన్ని రద్దు చేయించడం ఎవ్వరు మరువరని అన్నారు. ఈ కార్యక్రమం లో డా ఉడత్తు శ్రీనివాసరావు, చిలుకోటి ప్రసాద్, సయ్యద్ పీర్, మాటూరి రామ్మోహన రావు, తదితరులు పాల్గొన్నారు.




Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com